సాక్షి రంగారెడ్డి

సోమవారం । 17 । జూలై । 2023



అభివృద్ధే ధ్యేయం

రాజకీయలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.

8లో ▸



సాగుకు ఊతమిచ్చేలా..

సాగులో రైతులకు ఊతమిచ్చే కొత్త ఆవిష్కరణకు వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీకారం చుట్టారు.

8లో ▸



అభివృద్ధికి కృషి చేయాలి

యువత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పిలుపునిచ్చారు.

8లో ▸



చేవెళ్ల : బోనాల ఊరేగింపు



తుర్కయంజాల్ : కట్టమైసమ్మ దేవాలయం వద్ద భక్తుల రద్దీ



మొయినాబాద్: చిలుకూరులో తొట్టెల ఊరేగింపు

బోనం.. ఘనం

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ఆదివారం పల్లెల్లో అంబరాన్నంటాయి. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుల ధరువులు, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు, కేరింతల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



ఇబ్రహీంపట్నం రూరల్: ఎల్మినేడులో ..



షాబాద్: తిర్మలాపూర్‌లో బోనమెత్తిన యువతి

న్యూస్‌రీల్

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద లైటింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.2.40 కోట్లు విడుదల చేసినట్లు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ద చెరువు సుందరీకరణలో భాగంగా ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటుకు రూ.1.25 కోట్లు, చెరువు వద్ద నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూ రూ.1.15 కోట్లతో లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీలకు రూ.150 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఈ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

అనుమతులు లేకుండా మద్యం విక్రయం

- దుకాణాలపై పోలీసుల దాడి
- రూ.77వేలు విలువచేసే మద్యం స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం

అబ్దుల్లాపూర్‌మెట్: కిరాణా దుకాణాల ముసుగులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై దాడిచేసి ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలో ఆదివారం బోనాల సందర్భంగా వైన్స్ దుకాణాల బంద్ ఉన్న నేపథ్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన బైరు ప్రభాకర్ అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు దాడిచేసి.. వివిధ బ్రాండ్లకు చెందిన రూ.12వేల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా లష్కర్‌గూడ రెవెన్యూ పరిధిలో ఎస్‌బీఐ బ్యాంక్ పక్కనే ఉన్న బేకరీలో సైదులు.. అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో అతడి దుకాణంపై దాడిచేసి రూ.65 వేల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా అరెస్టు

శంషాబాద్: నకిలీ విద్యార్హత ధ్రువ పత్రాలు తయారు చేస్తున్న ముఠాను ఆర్‌జీఐఏ పోలీసులు అరెస్టు చేశారు. శంషాబాద్ పట్టణం ఆదర్శకాలనీకి చెందిన నాగేశ్వర్‌రావు విద్యార్హత సర్టిఫికెట్‌ల కోసం శంకర్‌రెడ్డి, సిద్దుయాదవ్‌ను సంప్రదించాడు. పరీక్షలు రాసిన తర్వాతే సర్టిఫికెట్‌లు అందుతాయని చెప్పిన సదరు వ్యక్తులు అతడి నుంచి రూ.20 వేలు తీసుకున్నారు. ఎలాంటి పరీక్షలు రాయకుండా అతడి పేరుపై సర్టిఫికెట్లు ఇవ్వడంతో అనుమానంతో అతడు ఆర్‌జీఐఏ పోలీసులను సంప్రదించాడు. దీంతో రంగంలోకి దిగిన శంషాబాద్ ఎస్‌ఓటీ, ఆర్‌జీఐఏ పోలీసులు నకిలీ సర్టిఫికెట్‌లు తయారు చేస్తున్న ప్రధాన సూత్రదారి బావండ్ల దేవేందర్ (42)తోపాటు శంకర్‌రెడ్డి, సిద్దుయాదవ్‌లను అరెస్ట్ చేశారు. సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్‌లో నివసించే దేవేందర్ ఇంట్లో నుంచి కలర్ ప్రింటర్, మానిటర్, సీపీయూ హార్డ్‌డిస్క్, స్టాంప్ ప్యాడ్‌లు, జేఎన్‌టీయూ, ఉస్మానియా, కృష్ణదేవరాయ, ఆంధ్రా వర్సిటీ, కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలు, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో సర్టిఫికెట్‌ను రూ.20 వేలకు పైగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

సేవలు ఏవీ?

- ప్రతి పంచాయతీకి ఇంటర్‌నెట్ సదుపాయానికి ప్రభుత్వ నిర్ణయం
- కొన్ని గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ బాక్స్‌ల బిగింపుతో సరి
- మూలన పడుతున్న పరికరాలు
- పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా అందని 'ఈ–సేవలు'



ఇంటర్‌నెట్ కనెక్షన్ లేక పంచాయతీలో వృథాగా ఉన్న కంప్యూటర్



చేవెళ్ల ఎంపీడీఓ కార్యాలయంలో వృథాగా పడి ఉన్న బీఎస్ఎల్ బాక్స్

చేవెళ్ల: పంచాయతీల్లో పాలన పారదర్శకత, ఆదాయ, వ్యయాల్లో కచ్చితత్వం ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం ఊరూరా ఇంటర్‌నెట్ సౌకర్యం కలిప్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ–సేవలు అందించేందుకు చర్యలు చేపట్టింది. తెలంగాణ ఫైబర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని పల్లెలను ఇంటర్‌నెట్‌తో అనుసంధానం చేసేందుకు భూగర్భ లైన్ల ద్వారా వైర్లు వేసి బీబీఎస్ఎల్ బాక్స్‌లను బిగించింది. జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పనులు చేపట్టింది. ఇంతవరకు బాగానే ఉన్నా పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పంచాయతీలకు ఇంటర్‌నెట్ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. ఇప్పటి వరకు ఒక్క పంచాయతీకి కూడా నెట్ కనెక్షన్ ఇవ్వలేదు. లైన్లు వేసి కంప్యూటర్లు ఇచ్చిన పంచాయతీల్లోనూ ఎక్కడా ఈ–సేవలు అందుబాటులోకి రాలేదు. ఇంకా కనెక్షన్ ఇచ్చే పనిలోనే ఉన్నారు.

సమస్త సమాచారం పొందుపర్చేలా..

ప్రతి పంచాయతీకి అందించే ఈ–సేవలతో గ్రామాల్లో మెరుగైన పౌరసేవలు అందించేందుకు వీలవుతుందని ప్రభుత్వం భావించింది. పనులకు సబంధించి నివేదికలు తయారు చేయటంతోపాటు జనన, మరణ, వివాహహ తదితర ధ్రువీకరణ ప్రతాలను ఆన్‌లైన్‌లో అందించడం ఈ–సేవల ముఖ్య ఉద్దేశం. టాక్స్‌ల వసూళ్లు, పెన్షన్లు, వ్యక్తిగత సమాచారాలు, గ్రామ ప్రణాళికలు, అనుమతులు, గ్రామసభల నిర్వహణ తదితర అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా పంచాయతీ నిర్వహణ మొత్తం పారదర్శకంగా ఉంటుందని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పల్లె ప్రగతి నివేదికలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పంచాయతీలకు అందించే నిధులు, వీటికి సంబంధించి పనులు, ఖర్చులు, అన్ని వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేయటం ద్వారా కచ్చితమైన సమాచారం ఉంటుందని భావించింది. ఇంటర్‌నెట్ సౌకర్యంతో సమయం ఆదా కావడంతో పాటు పనులు త్వరగా పూర్తవుతాయని యోచించింది.

అందుబాటులోకి ఎప్పుడో..

పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కావడంతో జిల్లాలోని 560 గ్రామాల్లో పనులు ప్రారంభించి బీబీఎస్ఎల్ వారు ఇంటర్‌నెట్ కనెక్షన్ల బాక్స్‌లు బిగించారు. బిగించిన పరికరాలు మూలన పడుతున్నాయి తప్ప నెట్ సౌకర్యం మాత్రం రావటం లేదు. సగానికిపైగా పంచాయతీల్లో వీటిని బిగించనే లేదు. ఇవి ఎప్పుడు అందుబాటులోకి వస్తాయా అని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సిబ్బంది ఎదురు చూస్తున్నారు.

బాక్స్‌లు బిగించి వదిలేశారు



అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కంప్యూటర్, ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వడంతోపాటు ఆపరేటర్లను ఇస్తామన్నారు. బీబీఎస్ఎల్ సంస్థకు సంబంధించిన బాక్స్‌లను బిగించి వదిలేశారు. సర్పంచ్‌గా పదవీకాలం పూర్తి కావస్తున్నా ఈ–సేవల ఊసేలేదు.

– రాజశేఖర్, సర్పంచ్, ఈర్లపల్లి

అందుబాటులోకి వస్తే మేలు



ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇస్తే అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదయ్యేలా చూస్తాం. పంచాయతీకి సంబంధించి పూర్తి వివరాలు కంప్యూటర్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, చేపట్టే పనుల వివరాలు నమోదు చేయడం ద్వారా కచ్చితమైన సమాచారం ఉంటుంది.

– భీమయ్య, సర్పంచ్, మీర్జాగూడ

నాలాలు ఇంతే.. చెరువుల పనులంతే..

- పాతవైనా.. కొత్తవైనా తీరని చింత
- పేరేదైనా పనులు మాత్రం పూర్తి కాలేదు



సాక్షి, సిటీబ్యూరో: మహానగరంలో వానొస్తే వరదలు.. రోడ్లు చెరువులుగా మారడం తెలిసిందే. అందుకు కారణం వరదనీరు సాఫీగా పారే నాలాలు కబ్జాలపాలై కొన్ని చోట్ల.. వ్యర్థాలతో నిండి చాలాచోట్ల నీరు పారే దారి లేక పోవడమే అందుకు ప్రధాన కారణమని తెలుసు. వాటితో పాటు నగరంలోని చాలా చెరువులు సైతం కబ్జాల పాలై నీరు నిలిచే పరిస్థితి లేకపోవడం కూడా ముంపునకు మరో కారణం. ముంపు సమస్యల పరిష్కారానికి రెండు దశాబ్దాల నుంచి రెండేళ్ల క్రితం వరకు వివిధ పనులు చేపట్టారు. అవి ఇప్పటికీ పూర్తికాలేదు.

సమస్య గుర్తించినా..

వరద సమస్యల పరిష్కారానికి నాలాల విస్తరణ, ఆధునికీకరణే శరణ్యమని రెండు దశాబ్దాల క్రితమే గుర్తించారు. కిర్లోస్కర్, వాయెంట్స్ కమిటీల సిఫార్సుల మేరకు విస్తరణ పనులు కొంత మేర చేపట్టి.. ఆ తర్వాత నిలిపివేశారు. వరద సమస్యల పరిష్కారానికి వ్యూహాత్మక నాలా అభివృద్ధి పథకాన్ని (ఎస్ఎన్‌డీపీ) రెండేళ్ల క్రితం చేపట్టారు. ఆ పనులు ఇంకా పూర్తి కాలేదు. వాటికంటే ముందు దాదాపు రూ. 452 కోట్లతో నాలాల విస్తరణ పనులు చేపట్టారు. అవి సైతం ఇంతవరకు పూర్తికాలేదు. కొత్తవి, పాతవి ఏవీ పూర్తికాకపోవడంతో వానొస్తే నగరంలో ముంపు సమస్యలు తప్పేలా లేవు.

చెరువుల పనులూ కాలేదు..

జీహెచ్ఎంసీ పరిధిలో 185 చెరువులుండగా, వివిధ పథకాల ద్వారా పూడికతీత, మరమ్మతులు, పునరుద్ధరణ, అలుగు, తూముల ఏర్పాటు వంటి పనులు చేస్తున్నారు. వీటితో పాటు మురుగునీటి మళ్లింపు, చెరువుకట్టల ఆధునీకరణ, ఫెన్సింగ్ తదితర పనులు చేపట్టారు. తద్వారా ముంపు సమస్యలు తగ్గుతాయని భావించారు. అలా 355 పనులకు రూ.345 కోట్లు మంజూరు కాగా, రూ.108.29 కోట్లతో 191 పనులు మాత్రం పూర్తయ్యాయి. 144 పనులు పురోగతిలో ఉన్నాయి. 20 పనులు వివిధ కారణాలతో పెండింగ్‌లో పడ్డాయి. ఇవి కాక రాష్ట్రప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ కోసం 19పనులకు రూ.282.63 కోట్లు మంజూరు చేయగా, వాటిల్లో రూ.132.21 కోట్లతో 8 పనులు పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తి కాలేదు. నిధుల విడుదల కాకపోవడమే ఇందుకు కారణం.

పూర్తి కాని పనుల్లో..

పూర్తికాని నాలాల పనులు పాతవాటిలో కిషన్‌బాగ్ నాలా రిటైనింగ్ వాల్, సన్నీగార్డెన్ – శివాజీనగర్ వరకు ముర్కి నాలా రిటైనింగ్ వాల్ ఆధునీకరణ, నూరమ్మచెరువు నుంచి మీరాలం ట్యాంక్ వరకు (వయా శివరాంపల్లి చెరువు, ఊర చెరువు, ప్రభాకర్‌జీ కాలనీ) కల్వర్టులు, ఉందాసాగర్ నుంచి పల్లెచెరువు వరకు రిటైనింగ్ వాల్, బహదూర్‌పురా నాలా కల్వర్టు, రిటైనింగ్ వాల్ తదితరమైనవి ఉన్నాయి. వీటితో పాటు పలు ప్రాంతాల్లో పనులు పూర్తి కాలేదు. ఓవైపు నాలాలు, మరోవైపు చెరువుల పనులు పూర్తి కాకపోవడంతో నగరంలో వానా కాలం సమస్యలు తీరలేదు.



గంజాయిని పరిశీలిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి

భారీగా గంజాయి పట్టివేత

శంషాబాద్: బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.62 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం కుస్మా, మల్కన్‌గిరి ప్రాంతాలకు చెదిన మొత్తం ఆరుగురు బిద్యాధర్ కిర్తానా, ప్రశాంత్ బిస్వాస్, సిప్రా కాజీ (మహిళ), దేబాషిష్, బిశ్వనాథ్, దీపాంకర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతూరు నుంచి గంజాయిని కొనుగోలు చేసి వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటారు. ఇందులో కొందరు కొనుగోలుదారులుగా కాగా మరికొందరు దానిని సరఫరా చేసేందుకు బందోబస్తుగా ఎస్కార్ట్‌గా పనిచేస్తుంటారు. బెంగళూరులో జుబేర్, జైనుల్లా అనే వ్యక్తులకు 178 కిలోల గంజాయిని సరఫరా చేయడానికి ఇటీవల చింతూరులో దానిని సాగుచేసే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి వాహనాల్లో బెంగళూరు తీసుకెళ్లేందుకు బిద్యాధర్, ప్రశాంత్ బిస్వాస్‌తో పాటు సిప్రా కాజీ బయలుదేరారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం విశ్వసనీయంగా తెలుసుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు, షాద్‌నగర్ రూరల్ సర్కిల్ చౌదరిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జీబీబీఐ కంపెనీ వద్దకు చేరుకోగానే స్థానిక పోలీసులతో కలిసి పట్టుకున్నారు. మొత్తం 178 కిలోల గంజాయితో పాటు రెండు స్కోడా వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ రూ.62 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాలో ఉన్న మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ ఎస్‌ఓటీ, చౌదరిగూడ పోలీసులను డీసీపీ అభినందించారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించి పౌరులు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

హైదరాబాద్ డీఆర్వోగా వెంకటాచారి

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా ఇ.వెంకటాచారిని నియామిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌ఈఎంగా ఎ.నర్సింహా రెడ్డి, భూపరిరక్షణ అధికారిగా వి.లావణ్య నియమితులయ్యారు. హైదరాబాద్ న్యాయ అధికారిగా పని చేస్తున్న సంగీత రంగారెడ్డి డీఆర్వోగా బదిలీ అయ్యారు. హైదరాబాద్ ఆర్డీఓగా సూర్యప్రకాశ్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న వెంకటేశ్వర్లును రెవెన్యూ శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

'డబుల్' దరఖాస్తులపై విచారణ

- రంగంలోకి రెవెన్యూ, జీహెచ్ఎంసీ బృందాలు
- డోర్ టు డోర్ ద్వారా పూర్తి వివరాల సేకరణ
- మరోవైపు దరఖాస్తుదారులకు దళారుల గాలం



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ శరవేగంగా సాగుతోంది. జీహెచ్ఎంసీ, రెవెన్యూ బృందాలు రంగలోకి దిగి దరఖాస్తుదారుడి డోర్ టు డోర్ విచారణ నిర్వహిస్తున్నారు. కుటుంబాల పూర్తి స్థాయి వివరాలు సేకరిస్తున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం సుమారు ఏడు లక్షలకు పైగా కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించేందుకు ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు కార్డు, అవసరమైన వివరాలను అప్‌లోడ్ చేశారు. క్షేత్ర స్థాయి విచారణ జరగలేదు. తాజాగా ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గానికి కొంత డబుల్ బెడ్రూం కోటా కేటాయించడం దరఖాస్తులపై కదలిక వచ్చినట్లయింది.

శివారులోనే అధికం..

- జీహెచ్ఎంసీలో నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లలో ఎక్కువశాతం నగర శివారులోనే ఉన్నాయి. మేడ్చల్ జిల్లాలో 38,419 ఇళ్లు ఉండగా.. హైదరాబాద్ జిల్లాలో 9,453, రంగారెడ్డి జిల్లాలో 23,908, సంగారెడ్డి జిల్లాలో 28,220 ఇళ్లున్నాయి. వీటిలో పాత ఇళ్లు, గుడిసెలను కూల్చి అక్కడే కొత్తగా నిర్మించిన వాటిని మాత్రం ఇప్పటికే పంపిణీ చేశారు.
- నగరంలో లక్ష ఇళ్ల నిర్మాణానికి సరిపడా స్థలాలు లేనందున శివారు ప్రాంతాల్లో ఎక్కువగా నిర్మించారు. నగరంలో ఉంటున్న వారికి కూడా ఆయా ప్రాంతాల్లో ఇళ్లు కేటాయించనున్నారు. ఇప్పటికే కొల్లూరులో సుమారు 15,660 గృహాలు నిర్మించి లాంఛనంగా ప్రారంభించారు. మరికొన్ని ప్రాంతాల్లో నిర్మించిన గృహాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం అన్ని అర్హతలు సాధించిన దరఖాస్తులు నియోజకవర్గాల వారీగా లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి కేటాయించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను ఇప్పిస్తామంటూ దళారులు దరఖాస్తుదారులకు గాలం వేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 111 ప్రాంతాల్లో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో పాత గృహాలు తొలగించిన (ఇన్ సీటు) 40 ప్రాంతాల్లో 8,898 గృహాలు, 71 ఖాళీ స్థలాల్లో 91,102 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించి పనులు చేపడుతున్నారు. ఇప్పటికే మొత్తం మీద 71 ప్రాంతాల్లో 68,176 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారు. మిగతా 38 ప్రాంతాల్లో వివిధ ప్రగతి దశలో కలవు. రెండు లొకేషన్లలో 2,026 గృహాలు వివిధ కారణాలతో నిర్మాణాలు నిలిచిపోయాయి. 42 ప్రాంతాల్లో చేపట్టిన 62,516 రెండు పడకల గదులు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మారో 29 లొకేషన్ (ఇన్ సీటు) పేదల పాత గృహాలు తొలగించి 5,660 కొత్త ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు.

- జీహెచ్ఎంసీ పరిధిలో 40 ఇన్ సీటు లొకేషన్ 8,898 రెండు పడకల గదులు, 17 వేకెంట్ ప్రదేశంలో 5,775 గృహాలు మొత్తం 57 లొకేషన్లలో 14,673 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ మధ్యలో 32 ఖాళీ ప్రదేశాల్లో 49,991 గృహ నిర్మాణాలు చేపట్టారు. ఓఆర్ఆర్ బయట ఉన్న 22 ఖాళీ ప్రదేశాల్లో 35,336 ఇళ్లు కడుతున్నారు.

జిల్లాల వారీగా ఇలా..

- హైదరాబాద్ జిల్లాలో మొత్తం ఇన్ సిటు, ఓపెన్ గల 38 లొకేషన్‌లలో 13 నియోజకవర్గాల పరిధిలో 70.73 ఎకరాల స్థలంలో 9453 గృహాలు.
- రంగారెడ్డి జిల్లాలో 30 లొకేషన్లలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 151.36 ఎకరాల స్థలంలో 23,908 ఇళ్లు.
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 33 లొకేషన్లలో 3 నియోజకవర్గాల పరిధిలో 38,419, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో 191.79 ఎకరాల్లో 10 లొకేషన్లలో 28,220 గృహ నిర్మాణాలు చేపట్టారు. 111 ప్రాంతాల్లో 668.73 ఎకరాల స్థలంలో లక్ష ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్‌: రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లోని సాగర్‌ రహదారి నుంచి నాదర్‌గుల్‌ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.16 కోట్లతో చేపట్టనున్న ఈ బీటీ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. రెండు నెలల్లో రోడ్డు పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్‌ స్తంభాలను తొలగించేందుకు అయ్యే ఖర్చు రూ.5 లక్షలను ఎమ్మెల్యే నిధుల నుంచి కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని.. ఎన్నికల అనంతరం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌ చైర్మన్‌ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కౌన్సిల్‌ ఫ్లోర్‌ లీడర్‌ కల్యాణ్‌ నాయక్‌, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతుల సంక్షేమ సంఘం ఎన్నిక

తలకొండపల్లి: పట్టు రైతుల సంక్షేమం, పట్టు పరిశ్రమపై అవగాహన, పరిశ్రమాభివృద్ధితో కలుగు ప్రయోజనాలు, మార్కెట్‌లో లాభనష్టాలు తదితర వాటిపై శనివారం రాత్రి హైదరాబాద్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు రైతుల జిల్లా నూతన సంక్షేమ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టు రైతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని కోరింతకుంట తండాకు చెందిన శుక్రునాయక్‌ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గట్టుఇప్పలపల్లికి చెందిన రఫీక్‌, ప్రధాన కార్యదర్శిగా దేవిలాల్‌, కార్యదర్శిగా సంజీవ్‌ కుమార్‌, కోశాధికారిగా ప్రశాంత్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టు పురుగుల పెంపకందారులు పాల్గొన్నారు.

మూర్ఛవ్యాధితో మహిళ మృతి

షాద్‌నగర్‌ రూరల్‌: మూర్ఛవ్యాధితో ఓ మహిళ మృతి చెందింది. మహబూబ్‌నగర్‌ జిల్లా నవాబ్‌పేట మండలం చౌదూర్‌ గ్రామానికి చెందిన మంజుల(40) కొన్నేళ్లుగా మూర్ఛవ్యాధితో బాధపడుతుంది. మంజుల సోదరుడు శ్రీశైలంగౌడ్‌ షాద్‌నగర్‌లని నెహ్రూనగర్‌కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 15న మంజుల సోదరుడి వద్దకు వచ్చింది. ఆదివారం ఇంటి అవసరాల కోసం బయటకు వచ్చిన మంజులకు మూర్ఛ వచ్చింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఊపిరాడక మృతి చెందినట్లు తెలుస్తోంది. శ్రీశైలంగౌడ్‌ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ వెంకటేష్‌ తెలిపారు.

సాగుకు ఊతమిచ్చేలా..

- ద్రవరూప ఎరువుల ఆవిష్కరణ దిశగా శాస్త్రవేత్తల అడుగులు
- త్వరలో అగ్రోస్‌, డీసీఎంఎస్‌ దుకాణాల్లో అందుబాటులోకి
- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుందంటూ వెల్లడి



ఎరువుల దుకాణం

షాబాద్‌: సాగులో రైతులకు ఊతమిచ్చే కొత్త ఆవిష్కరణకు వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీకారం చుట్టారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటివరకు డీఏపీ, యూరియాను రైతులు ఘన రూపంలో వాడేవారు. ఇప్పుడు నూతన పద్ధతి ద్వారా ఈ రెండింటిని ద్రవరూపంలో తీసుకువచ్చారు. ఇలా వాడటం వలన అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయాధికారులు వివరిస్తున్నారు. 50 కిలోల డీఏపీ, యూరియా ఎంత విస్తీర్ణానికి సరిపోతుందో.. అరలీటర్‌ డీఏపీ, అరలీటర్‌ యూరియా ద్రవరూపంలో అంతే విస్తీర్ణానికి సరిపోనుంది. దీంతో ఘనరూప ఎరువుల కన్నా.. ద్రవరూపానికే సుమారు 8 శాతం పంట దిగుబడి పెరుగుతుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మార్కెట్లో ఘన, ద్రవరూప ఎరువులు లభిస్తున్నాయి. ఇంతవరకు బస్తాల్లో ఘనరూపంలో యూరియా, డీఏపీ లభించేది. ఇప్పుడు ద్రవరూపంలోనూ అందుబాటులోకి వచ్చాయి. అంతకుముందు 50 కిలోల డీఏపీ బస్తా సుమారు రూ.1,350, యూరియా బస్తా రూ.266 మార్కెట్‌లో ధర ఉంది. అయితే (ఇఫ్కో) కంపెనీ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన నానో డీఏపీ అర లీటర్‌కు రూ.600, యూరియా అరలీటర్‌ రూ.240 ధరతో అందుబాటులోకి తెచ్చింది. ద్రవరూప యూరియాపై రూ.26(266–240) డీఏపీ పై రూ.750(1350–600) వరకు ప్రయోజనం చేకూరుతోంది.

ద్రవరూప ఎరువుల ప్రయోజనం

అధికారుల అంచనా ప్రకారం ద్రవరూప ఎరువులతో పంటకు సుమారు 90 శాతం వరకు ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. ఘనరూప డీఏపీ వరి నాటు వేసేటప్పుడు బస్తా డీఏపీ ఎంత విస్తీర్ణంలో వినియోగిస్తారో.. ద్రవరూప డీఏపీ అర లీటర్‌ బాటిల్‌ పొలంలో పిచికారీ చేస్తే సరిపోనుంది. ఇలా చేయడం వల్ల మొక్కలకు నత్రజని సమర్థవంతంగా అందుతుంది. మొక్క వేర్లలో కణజాలం వృద్ధిచెందటంతో పాటు పంట ఉత్పత్తిలో పోషక విలువలు పెరుగుతాయి. సాగులో అధికారుల సూచనలు పాటించాలి.

దిగుబడి పెరుగుతుంది



రైతులకు ద్రవరూప డీఏపీ, యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. వారంలో అగ్రోస్‌, డీసీఎంఎస్‌ షాపులకు స్టాక్‌ వచ్చేలా చర్యలు తీసుకుంటాం. వరినాటుకు ముందుగా ఒకసారి మాత్రమే నానో డీఏపీని పొలంలో పిచికారీ చేయాలి. అలాగే నానో యూరియా లీటరు నీటికి 2 మి.లీ లేదా 4మి.లీ చొప్పున కలిపి పంట పెరుగుదల దశలో తర్వాత నెలలోపు పూత దశలో రెండోసారి పిచికారీ చేయాలి. దీంతో రైతులకు సుమారు 8 శాతం పంట దిగుబడి పెరుగుతుంది.

– వెంకటేశం, మండల వ్యవసాయాధికారి, షాబాద్‌

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



ఎమ్మెల్యే యాదయ్యను సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌ రూరల్‌: యువత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అమ్డాపూర్‌ మాజీ సర్పంచ్‌, వార్డు సభ్యులు, యువకులు ఎమ్మెల్యేను యాదయ్యను కలిసి సన్మానించారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అమ్డాపూర్‌ మాజీ సర్పంచ్‌ కోళ్ల సిద్ధయ్య, గ్రామ ఉపసర్పంచ్‌ నాగార్జునచారి, వార్డు సభ్యులు, నాయకులు మన్నె ప్రభాకర్‌రెడ్డి, తూర్పు జితేందర్‌రెడ్డి, మద్యపాగ కృష్ణ, నర్సింహ, భూషణం, ప్రవీణ్‌, కుమార్‌, చంద్రపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ దుకాణంలో చోరీ



మొబైల్‌ దుకాణం గోడకు వేసిన కన్నం

మహేశ్వరం: మండల కేంద్రంలోని ఓ సెల్‌ఫోన్‌ రిపేర్‌ దుకాణంలో చోరీ జరిగింది. ఎస్‌ఐ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్‌ మునాఫ్‌ అలీ మహేశ్వరం చౌరస్తాలో మొబైల్‌ రిపేర్‌ షాపు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరే శనివారం రాత్రి 10 గంటలకు షాప్‌ను మూసివేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం దుకాణాన్ని తెరిచేందుకు రాగా చోరీ జరిగిన విషయాన్ని గమనించాడు. రూ.15 వేలు విలువ చేసే పాత సెల్‌ఫోన్లను దొంగలు ఎత్తుకెళ్లారు. షాపు వెనుక నుంచి కన్నం వేసి షాపులో ఉన్న పాత సెల్‌ఫోన్లు, రిపేరింగ్‌కు వచ్చిన ఫోన్లు ఎత్తుకెళ్లారు. దీంతో అలీ మహేశ్వరం పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఖరము పాలకు పెరిగిన డిమాండ్‌



గాడిద పాలను పితుకుతున్న యువకుడు

కందుకూరు: గంగి గోవు పాలు గరిటడైనా చాలు అనే సామెతను మరిపించేలా, అందుకు భిన్నంగా చెంచాడైనా చాలు ఖరముపాలు ఆరోగ్యానికి మేలు అన్న చందంగా ఉంది పరిస్థితి. వర్షా కాలం ప్రారంభం కావడంతో వాతావారణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, దమ్ము వంటి అనారోగ్యాలతో ప్రజలు సతమతమవుతున్నారు. గాడిద పాలతో జలుబు, దగ్గు, దమ్ము వంటి జబ్బులు తగ్గుతాయనే నమ్మకం చాలా మందిలో ఉంది. దీంతో గాడిద పాలకు డిమాండ్‌ పెరిగింది. భైంసా, కామారెడ్డి ప్రాంతాల నుంచి కొందరు పెంపుడు గాడిదలతో వచ్చి ఇంటింటికీ తిరుగుతూ పాలను అమ్ముతున్నారు. ఆసక్తి ఉన్న వారు పాలను కొనుగోలు చేస్తున్నారు. 30 మి.లీ. పాలను రూ.100 వరకు విక్రయిస్తున్నారు. పిల్లలకు జలుబు, దగ్గు తక్కువైతుందని ఎంత రేటైనా పెట్టి కొంటున్నారు. దీంతో గాడిదపాలుకు డిమాండ్‌ ఎక్కువైంది.

కొత్తపేట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కాగ్నిజెంట్‌ సంస్థ ప్రతినిధులు

కేశంపేట: కాగ్నిజెంట్‌ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్మాణ్‌ ఆర్గనైజేషన్‌ సంస్థ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండలానికి చెందిన కొత్తపేట జెడ్పీ హైస్కూల్‌ విద్యార్థులు అఖిల, సౌభాగ్య ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సదరు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అయ్యే ఖర్చును కాగ్నిజెంట్‌ పరిశ్రమ యాజమాన్యం భరిస్తుందని పరిశ్రమ ప్రతినిధులు శైలజ, శివ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస సాగర్‌, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అభినందించారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయండి

రాజేంద్రనగర్‌: కార్మిక సంఘాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పరిశ్రమ యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్‌ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. జూలై 1న శంషాబాద్‌లో జరిగే కార్మిక సంఘాల జిల్లా సదస్సులో కార్మికుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కె.రామస్వామి, జిల్లా ఏఐటీయూసీ సబ్‌ కమిటీ సభ్యులు శేఖర్‌ రెడ్డి, జిల్లా కార్యదర్శులు సత్యనారాయణ, వనంపల్లి జైపాల్‌రెడ్డి, చందుయాదవ్‌, హరిసింగ్‌నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

తండ్రీకూతుళ్లపై వీధికుక్కల దాడి

శేరిలింగంపల్లి: జీహెచ్‌ఎంసీ పరిధిలో వీధికుక్కల దాడి పరంపర కొనసాగుతోంది. తాజాగా ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లిలోని తారానగర్‌ మార్కెట్‌లో వీధి కుక్కలు ఓ కుటుంబంపై దాడి చేశాయి. ఈ దాడిలో తండ్రి, కూతురుకు గాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే వారిని చికిత్స కోసం కొండాపూర్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆదివారం బోనాల పండుగ కావడంతో తెల్లాపూర్‌ ప్రాంతంలో నివాసం ఉండే రమేష్‌ తన భార్య ముగ్గురు పిల్లలతో కలిసి తారానగర్‌ మార్కెట్‌కు వచ్చాడు. అంతా నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న మూడు కుక్కలు వారిపై దాడి చేశాయి. ఈ కుక్కల దాడిలో చిన్నారి మౌనిక(6) చెంప, చెవి భాగాల్లో గాయాలయ్యాయి. ఇదే తరుణంలో మరోకుక్క తండ్రి రమేష్‌కాలుకు కరిచింది. దీంతో అతనికి కూడా స్వల్ప గాయమైంది. తండ్రీకూతురు గట్టిగా అరవడంతో ఈ ఘటనను స్థానికులు చూసి తేరుకొని వెంటనే కేకలు వేసి కుక్కలను అక్కడి నుంచి తరిమివేశారు. వెంటనే స్థానికులు వారిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ వారికి తగిన చికిత్స అందించారు.

పుట్టిన రోజునే అనంతలోకాలకు..

- యాదాద్రికి వెళ్లి వస్తుండగా బైక్‌ను ఢీకొట్టిన డీజిల్‌ ట్యాంకర్‌
- ఒకరి మృతి, మరొకరికి తీవ్రగాయాలు
- మృతుడు తలకొండపల్లి మండలం రాంపూర్‌ గ్రామస్తుడు

తలకొండపల్లి: పుట్టినరోజున యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి బైక్‌పై స్నేహితులతో కలిసి వెళ్లిన ఓ యువకుడుని మృత్యువు కబలించింది. పోలీసులు తెలిపిన వివరాలు... తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్‌లో గ్రామానికి చెందిన సప్పిడి శ్రీనివాస్‌ (20).. తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం స్నేహితులతో కలిసి బైక్‌పై యాదగిరిగుట్టకు బయలు దేరాడు. మార్గ మధ్యలో బీబీనగర్‌ టోల్‌గేట్‌ సమీపంలో ప్రమాదవశాత్తు డీజిల్‌ ట్యాంకర్‌ శ్రీనివాస్‌ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్‌కు బలమైన గాయాలవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. బైక్‌ వెనుక ఉన్న విష్ణు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. శ్రీనివాస్‌ మరణంతో రాంపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కృష్ణయ్య, సునీత కన్నీటి పర్యంతమయ్యారు. శ్రీనివాస్‌ శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఎట్టకేలకు మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ జయమ్మ

- మరోసారి వాయిదా పడకుండా జాగ్రత్తలు
- ఫోన్లు చేసి సభకు రావాలని బతిమిలాడిన వైనం

శంషాబాద్‌ రూరల్‌: కోరం లేక ఒక రోజుకు వాయిదా పడిన సభ.. ఎట్టకేలకు సగం మంది సభ్యుల హాజరుతో సాదాసీదాగా సాగింది. మండల పరిషత్‌ కార్యాలయ సమావేశ హాల్‌లో ఆదివారం ఎంపీపీ జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరగాల్సిన ఈ సభను కోరం లేక ఆదివారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

- ఎంపీపీతో పాటు ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు రావడంతో సభను ప్రారంభించగా.. చివరలో వైస్‌ ఎంపీపీ నీలం సభకు రావడం గమనార్హం. సభ జరిగేందుకు ఎంపీటీసీలకు ఫోన్లు చేసి బతిమాలినట్లు సమాచారం.

గ్రామాల్లో స్పెషల్‌ డ్రైవ్‌..

- ఈ నెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీఓ ఉషాకిరణ్‌ ప్రకటించారు.
- రోడ్లు, మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించడానికి సర్పంచులు చొరవ తీసుకోవాలన్నారు. తొండుపల్లి నుంచి కామునిచెరువు వరకు ఫీడర్‌ చానల్‌ ఏర్పాటుకు రూ.30 లక్షలు మంజూరైనట్లు ఇరిగేషన్‌ సిబ్బంది తెలిపారు.
- గ్రామాల్లో రోడ్లు, భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సభ్యులను కోరారు. సభకు కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. జెడ్పీటీసీ తన్వీరాజు, డీసీసీబీ డైరెక్టర్‌ బూర్కుంట సతీష్‌, ఎంపీటీసీ సభ్యులు యాదయ్య, ఇందిరా, సరితా, యాదగిరి, క్రాంతికుమార్‌, సర్పంచ్‌లు ఇస్తారి, రవీందర్‌, రాజ్‌కుమార్‌, ఎంపీడీఓ వసంతలక్ష్మి, ఎంఈఓ రాంరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్‌ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ రాజ్‌ ఏఈ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

ముదురుతున్న వివాదం..

సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ హాజరుకాకపోవడానికి స్పష్టమైన కారణాలు తెలియకున్నా.. ఎంపీపీ, ఎంపీటీసీల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. అధికారులపై ఎంపీపీ భర్త అజమాయిషీ ఎక్కువైనట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇదివరకే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. దళితబంధు లబ్ధిదారులు, కాంట్రాక్టర్ల నుంచి ఓ సిబ్బంది లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు సిబ్బంది చేస్తున్న చర్యలతో మిగిలినవారు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఇక్కడ నుంచి బదిలీకావడం తప్పా.. వేరే గత్యంతరం లేదనే భావనకు వచ్చినట్లు తెలుస్తోంది.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్ల పట్టివేత

శంషాబాద్‌ రూరల్‌: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. పెద్దగోల్కొండకు చెందిన ఎస్‌.శ్రీశైలం అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు పోలీసులకు ఆదివారం సమాచారం అందింది. దీంతో అక్కడకు వెళ్లి పరిశీలించగా.. షెడ్డులో బీరు, విస్కీ బాటిళ్లు లభించాయి. దీంతో అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్‌ బియ్యం స్వాధీనం

శంషాబాద్‌ రూరల్‌: అక్రమంగా రేషన్‌ బియ్యాన్ని సేకరిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగోల్కొండ శివారు లో అక్రమంగా రేషన్‌ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు ఆదివారం పోలీసులకు సమాచారం అందడంతో వెళ్లి పరిశీలించగా.. ఆటో ట్రాలీలో బియ్యం బస్తాలు ఉన్నాయి. రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు స్టేషన్‌కు తరలించారు. బియ్యం సేకరిస్తున్న వ్యక్తిని యాదాద్రి జిల్లా బొమ్మలరామారం వాసి డి.బాస్కర్‌గా గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్‌

Real Estate

FLAT FOR SALE

■ Kapra Next to D.Mart Last Few 2 & 3BHK Flats for Resale: Gated Community, Club House Swimming Pool No. GST Call: 9502277099. [H-780842]

■ 3BHK Flats in 8Acre Gated Community, Quality Construction Must See! Near NFC/ECIL, for Site Visit Call: 9849487470. [H-780843]

LEASE / RENT

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న బి.బి.నగర్‌ వరంగల్‌ హైవే ఎయిమ్స్‌ దగ్గర మెయిన్‌ రోడ్‌ నుండి 2వ ప్లాట్‌, 41,400 చ॥గజాలు, 1.25 లక్షల చ॥ అడుగుల షెడ్ల (8) లీజ్‌ / రెంట్‌ కు సిద్ధంగా కలవు చ॥ అడుగు రెంట్‌ రూ. 8/-. కాల్‌: 8885870000, 9849123696 [HA-11297]

PLOT FOR SALE

■ హైదరాబాద్‌లో ఫార్మాసిటీ గా అభివృద్ధి చెందుతున్న యాచారం నందు విల్లా ప్లాట్స్‌ & ఓపెన్‌ ప్లాట్స్‌ కలవు. గజం. 10999/-. ఫోన్‌ : 7989747927 [HA-13943]

■ బెంగుళూరు హైవే షాద్‌నగర్‌ @రాజాపూర్‌ 104 ఎకరాల ఫ్రూట్‌ ప్లాంటేషన్‌ ఫామ్‌ ల్యాండ్‌ రిసార్ట్‌ కలిగిన వెంచర్‌ లో 2,5 గుంటల ప్లాట్లు కలవు. గజం 6499/- ఫిక్సిడ్‌. 24/7 సెక్యూరిటీ, కాంపౌండ్‌ వాల్స్‌, అన్ని డెవలప్‌మెంట్స్‌ తో కలవు. క్లి॥టై॥ స్పాట్‌ రిజి॥ సంప్ర: 8790142136 [H-780840]

■ ECIL చౌరస్తాలాగా కాబోతున్న ECIL నెమలి చౌరస్తాలో 120గ॥లు G+1 బిల్డింగ్‌ పర్మిషన్‌ కే॥6 లక్షలకే రిజి॥తో 40/30 రోడ్లు, 24గం॥ సెక్యూరిటీ. Ph: 6309771255 [H-189454]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్‌ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 89773 06689 [B-100]

■ కేవలం 4,25,000/-లకే 121గజాల ఫామ్‌ల్యాండ్‌ ప్లాట్లు ఆలేరు-జీడికల్‌ 100 Ft. రోడ్డుకి 18ఎకరాల మా వెంచర్‌లో 10 శ్రీగంధం+10 ఫ్రూట్‌ మొక్కలతో 12సం॥ ఫ్రీ మెయింటెనెన్స్‌ MOU అగ్రిమెంట్‌ కూడా ఇస్తాం. EMI 24నెలలు (5,00,000) లక్షలకే, క్లి.టై. స్పాట్‌ రిజి. ఫోన్‌: 7032547694 [H-788725]

VILLAS FOR SALE

■ New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact: + 91 7353585358 Sark Projects [HA-94164]

Services

■ మీ బంగారం తాకట్టులో ఉందా వడ్డీ చెల్లించ లేకపోతున్నారా తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్‌ ధరకు కొనబడును. ఫోన్‌ : 7013501541 [H-788602]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్‌, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్‌ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788716]

■ మీ బంగారం మణప్పురం, ముత్తుట్‌ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్‌ క్యాష్‌. ఫోన్‌ : 8886456484. [H-189261]

BUSINESS OFFER

■ రియల్‌ ఎస్టేట్‌లో పార్ట్‌టైమ్‌ వర్క్‌ చేయడం ద్వారా మంచి ఆదాయం సంపాదించడం & ఫీల్డ్‌ వర్క్‌ లేకుండా కష్టమర్లను సంపాదించడం అను అంశంపై ఉచిత సెమినార్‌. ఫోన్‌ : 9849416132 [HA-2028]

■ సింగిల్‌ డాక్యుమెంట్స్‌, హోమ్‌, మోర్టిగేజ్‌, టేక్‌ ఓవర్‌, 40Sq.yds to 150 Sq.yds వరకు ప్లాన్‌ లేకున్నా అధిక డబ్బు IT రిటర్న్స్‌ లేకున్నా ఇప్పించబడును. ఫోన్‌ : 7396226332 [H-780844]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్‌ స్టేషన్‌ రేతిఫైల్‌ బస్‌స్టాప్‌ ఎదురుగా 2500 చ॥అడుగుల షాప్‌ అమ్మకం లేదా రెంట్‌కు కలదు. టిఫిన్‌ సెంటర్‌ / బైక్‌ షాప్‌ / బ్యాంక్‌/ రెస్టారెంట్‌ ఏదైనా పెట్టవచ్చు. కాల్‌: 9000856222, 9985444442 [HA-11296]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Kailasam Giridhar S/o. Vasan thakumar Reddy Kailasam R/o. Flat C806, Greenmark Galaxy Apartments, Raghavendra Colony, Kondapur, Hyderabad have changed my name to Kailasam Giridhar Reddy for all purposes. [DA-27243]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యం, భోజనం వసతి ఉప్పల్‌, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-781644]

Wanted

■ అమీర్‌పేట్‌ లేడీస్‌ హాస్టల్‌ లో పని చేయుటకు ఇంటర్‌ లేదా డిగ్రీ చదివిన లేడీ వార్డెన్‌ కావలెను. సంప్ర: 9985163370 [H-780845]

■ ఫ్రెషర్స్‌ కావలెను (వాటర్‌ ప్యూరిఫైర్స్‌ కంపెనీ) సర్వీస్‌ టెక్నీషియన్స్‌, ఫీల్డ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ మరియు లేడీ టెలికాలర్స్‌. మంచిజీతం + ఇన్సెంటివ్‌ సంప్ర॥ Waves సికింద్రాబాద్‌ Ph: 9989123012 [H-189360]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్‌ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్‌ వాట్సప్‌ చేయండి. 88854 86421. [M-1221457]

■ శ్రీ సాయి హోం కేర్‌ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్‌ : 9533909627, 9494071023 [H-780941]

■ Opportunity Every one! Monikonda Puppala guda ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ కం॥ లో మార్కెటింగ్‌ చేయుటకు, సేల్స్‌ ఆఫీసర్స్‌, మేనేజర్స్‌ M/F, కా॥ Part & Full Time,You work we support. ఫోన్‌: 9550367905 [H-788819]

■ BiPC ఇంటర్‌-ట్యూషన్‌ టీచర్స్‌, టెలికాలర్స్‌, యాంకర్స్‌, వీడియో ఎడిటింగ్‌, చర్చి పాస్టర్స్‌, క్రిస్టియన్స్‌, సూపైజర్స్‌, డ్రైవర్లు, వంట మనిషి, హెల్పర్లు. Q: 10-డిగ్రీ. పి.జి., జీ: 10-20K. ఫోన్‌: 9505261777 [H-189229]

■ 3yr. ITR CA Auditing 12A 80G CSR Pan Card Nitiaayog BRL MSME Social Justice ISO సర్టిఫికెట్లు కల్గిన NGO నందు ఫండింగ్‌ & సేవ చేయుటకు స్త్రీ/పు కావలెను. నెలకు 21K+, 81439 09459 [M-1221340]

■ Wanted Security Officers, Ex-Service Men for Gachibowli, Isnapur, Miyapur, Bollaram and Bibinagar, Cont: P.S. Rao. Ph: 9866077600 [HA-11294]

■ Wanted Site Supervisors (Technical) Exp. in Civil or Interior Project Balanagar, Ph: 9959192349, Mail ID:vijayshamboinfrastructure@gmail.com [H-189307]

■ Wanted Delivery Persons & Marketing Executives Near Malkajgiri. Contact: 7299288899, 9959599665 [H-796920]

FACULTY TEACHERS

■ Wanted Teachers to Teach Social, Hindi, Physics for VI to X & English, Social I to V, PET, Computer Operator Tagore's High School, Gandhi nagar, J.Gutta. Ph: 8801064571/ 9399955993 [HA-3293]

■ Wanted Male Non Teaching Staff and Marketing Vice Principal in a Reputed Educational Organisation. Qualification Any Degree. Salary: 12000/- to 20000/-, Age: 25 to 45. Job Location: Ameerpet, Hyd. Contact: 92487 33323 [G-4465]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు జోన్‌ సెంటర్స్‌

సాక్షి క్లాసిఫైడ్స్‌

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్‌	9912348016	రాజేంద్రనగర్‌	9010202372
ఎల్‌.బి.నగర్‌	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్‌	9951602997
సికింద్రాబాద్‌	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్‌	9705144457	చందానగర్‌	9010213322
అమీర్‌పేట్‌	9505507563	ఉప్పల్‌	7095250115

హైదరాబాద్‌ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్‌, రోడ్‌ నెం.1, బంజారాహిల్స్‌, హైదరాబాద్‌ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453